# పాత కలాలు : కొత్త పేజీలు

## దేవుఁడు చేసిన మనుష్యుల్లారా!
## మనుష్యులు చేసిన దేవుళ్ళారా!
## మీ పేరేమిటి?

పురాణ కథల గురించి మేం శంకలు వేస్తే, మా గురువుగారు "వెధవ చదువు, మీకు మతులు పోతున్నాయి! మీరు ఒట్టి బౌద్ధులు!" అనేవారు,

"బౌద్ధులు యెటువంటివారు, శాస్త్రుల్లుగారూ!" అని రామ్మూర్తి వొకనాడడిగాడు.

కుని మాకు అభిముఖంగా శాస్త్రుల్లుగారు కూచున్నారు. నేను బల్ల చెక్క తెచ్చి వెయ్యబోతే, "వొద్దురా, మీరంతా కింద కూచుంటే, నేను బల్ల మీద కూచుంటాన్రా?" అన్నాడు. రెండు లేతకొబ్బరికాయల నీళ్ళుతాగి తాంబూలం వేస్తూ, శాస్త్రుల్లుగారు బౌద్ధ

● గురజాడ అప్పారావు

# మీ పేరేమిటి?

"రేపు ఆదివారం రాజుగారి పువ్వుల తోటలో యీ విషయం ఉపన్యసిస్తాను. అంతా రండి" అని శాస్త్రుల్లుగారు సెలవిచ్చారు.

ఆదివారంమధ్యాహ్నం నాలుగు గంటలప్పుడు పువ్వులతోటలో ఒక పరుపు మామిడిచెట్టు క్రింద మేమంతా పాతిక మంది కూచున్నాం. గావంచా పరచు

మతం విషయమై ఉపన్యసించారు. పది నిమిషాలు ఆయేసరికి, రామ్మూర్తి పుస్తకం వొహటి తనలో తను చదువుకుంటూ, "శాస్త్రుల్లుగారూ! తాము శలవిచ్చేదంతా సర్వదర్శన సంగ్రహంలోంది కాదండీ" అని అడిగాడు. ఆశ్చర్యపడి. శాస్త్రుల్లుగారు "ఔరా! నీకెలా తెలిసిందిరా? అదేం తర్జుమా

కాదు గద ?" అన్నారు.

"ఔనండి."

"ఈ యింగ్లీషు వారు ఉద్దంశ పింకంగా ! ఆ రెండో పుస్తకం ?"

"అది బుద్ధ చరిత్రంకి."

"ఎక్కడ సంపాదిస్తార్రా యీ అపూర్వ గ్రంథాలు ? యేదీ ! శాస్తుల్లుగారు పుస్తకం అందుకుని, అతి మధురమైన కంఠంతో, శ్లోకాల్ చదివి అర్థం చెప్పడం ఆరంభించారు. వారు చెప్పేకథల్లా కళ్ళ గట్టినట్టుంటుంది. అలా సంతోషంగా వెళ్ళిపోయింది. యింటి కొచ్చేటప్పుడు శాస్త్రుల్లుగారు శలవిచ్చారు. "యీ సంస్కృత విద్యయందు యెలా కుదిరిందిరా అభిమానం తెల్లవాడికి ? యెక్కడలేని గ్రంథాలు పైకి లాగుతున్నారు. వాళ్ళయందు తప్పకుండా భగవంతుడు వున్నాడు"

నాలుగు రోజులు పోయింతర్వాత, శాస్త్రుల్లుగారు వొకనాడు క్లాసులో యిలా శలవిచ్చారు. "ఒరేయ్ ! నిజం చెప్పాలి కదూ, యీ పుస్తకం చదివిందాకా, బుద్ధుడి మహిమ నాకు తెలియలేదుగా, తప్పకుండా యీ మహానుభావుడు శ్రీ మహావిష్ణు అవతారమేరా."

ఆనాటి నుంచీ శాస్తుల్లుగారు మమ్మలని బౌద్ధులని దూషించడం మానేశారు. కిరస్తానులవని మట్టుకు అంటూ వొచ్చేవారు. క్రీస్తును శ్రీ మహావిష్ణు యొక్క పదకొండో అవతారంగా చెయ్యడానికి సాధ్యంకాక, వొదబడి వూరుకున్నాం.

మా గురువుగారి వంటి గురువుగాడు ఆంధ్ర లోకంలో లేరు. చిరకాలం కాశీ వాసం చేసి, తర్కశాస్త్రము చదువుకున్నాడు. మన దేశంలో అంత తార్కికుడు లేడని ప్రతీతి. శాస్త్రం మాటకేంగాని కావ్యాల్లో మంచి రసగ్రాహి. మరి సుగుణ సంపత్తికో అంటే, సత్యకాలపు మనిషి. అంత పాండిత్యం యింత సత్యకాలం ఒక బుఱ్ఱలో ఎలా యిమిడివున్నాయో, ఆశ్చర్యం !

యీ జరిగినది !పది సంవత్సరముల కిందటిమాట. ఇప్పుడు శాస్తుల్లుగారు పింఛను పుచ్చుకున్నారు. మా లాంటి శిష్యుల శుశ్రూష పొందుతూ, మాకు సంస్కృత గ్రంథాలు చెబుతూ సంతోషిస్తూ. సంతోషపెడుతూ కాలంవెళ్ళ బుచ్చుతున్నారు.

నేను వర్తకం చేస్తున్నాను. రామ్మూర్తికి భూములు లావుగా వున్నాయి. కొత్తకొత్త మోస్తరను వ్యవసాయం చేస్తున్నాడు. వోటగెడ్డ దరిని సీతారామ కోరుతున్న ఒక బ్రహ్మాండమయిన తోట వేశాడు అవి పువ్వులు కావు, అవి పళ్లు కావు, తొలిఫలాలు గురువుగారు ఆరగించనిదీ రామ్మూర్తి చెట్టు ముట్టడు. ఆ తోటలో విహరించడం గురువుగారికి అత్యానందం. అక్కడనే మేం తరచు మీటింగులు చేస్తూవుంటాం. వెంకయ్య స్కూలులో మేష్టరు. ఖాయిదా లావుచేసి తిట్టుతింటూ వుంటాడు. మా స్కూలు జట్టులో ఆరేడు గురరం యిక్కడినే వున్నాం గురువుగారూ మేమూ కలిసి నప్పుడల్లా స్వర్గఖండం ఒకటి అక్కడికి దిగినట్టు వుంటుంది.

ఇక ప్రస్తుత కథ.

మా పట్నానికి ఎనిమిది మైళ్ళ

దూరంలో రామగిరి అని ఒక విష్ణుక్షేత్రం గలదు. దాని వర్ణన మరొకమాటు చేస్తాను. ఇప్పటి మట్టుకు మీకు తెలియవలసిన దేమంటే :- అక్కడి విష్ణుక్షేత్రం ఆధునికం. ఆ వూరి నల్లకొండల నంతటను శిథిలమైన బౌద్ధ కట్టడములు కలవు. అక్కడివారు వాటిని పాండవుల పంచలంటారు. ఈ దేశంలో పాండవులు వుండని గుహలు, సీతమ్మవారు స్నానమాడని గుంటలూ లేవు.

ఒక పెద్ద గుహలో నున్న బౌద్ధ విగ్రహమును శివుడని, దాని ప్రక్క నున్న దేవీ విగ్రహమును గౌరి అని భావించి జంగాలు పూజ చేస్తున్నారు.

ఉండగా, ఉండగా, కొన్నాళ్ళకి, ఒక దొర, గుమస్తాలతోను, బిళ్ళ బంట్రోతులతోనూ వచ్చి, మెట్టల పడమటనున్న ముదర మామిడి తోటలో కొంపు ఖజాయించాడు. మరిన్ని వందల కొలది కూలీలను కూర్చి ఆ కొండల మధ్య నున్న దిబ్బలు తవ్వించటం ఆరంభించాడు. ధనం కోసం తవ్వుతున్నాడని అక్కడి వాళ్ళంతా అనుకొన్నారు. కాని, విరిగిన ప్రతిమలూ, జిలుగు చెక్కిన రాళ్ళూ, పాతుకు పోయిన పాత కుండలూ, ముంతలూ బళ్ళ మీద పెరికి, ధనం కంటెనూ యెక్కువ భద్రంగా యేర్చి పేర్చాడు. ఇవి చూచుటకే మేం వెళ్లాం.

మేం ఆవూరు వెళ్లే సరికి జంగాలు పూజ చేసే రాతిబుద్ధ ప్రతిమను గూర్చి వూరంతా కోలాహలాంగా వుండెను ఆ బొమ్మ మేం చూశాం బహు సొగసైనది. ఇంతటిదైనచిత్రముగాంధార దేశంవైపు మరెక్కడా చూడలేదని దొర మాతో చెప్పారు. దాని పీఠం మీద "యేధర్మా హేతుప్రభువా" ఇత్యాది బౌద్ధ సిద్ధాంతము సొంపుగా వ్రాయబడి వున్నది. దొరగారు దాని మీద కన్ను వేసి "ఇస్తారా?" అని అడగగా, శైవులలో పెద్దలు "ప్రాణములనయినాయిత్తుముతప్ప గాని, దానిని యివ్వజాలము" అనిరి దొరగారు నలుగురితో సాయిలా పాయిలాగా తిరిగేవాడు గనుక మర్యాదగా జవాబు చెప్పారు. మరిఒకరైతే, కథ చాలా దూరం వెళ్ళి వుండును - దొరగారు అంతటితో ఆ ప్రయత్నం మానుకున్నారు.

ఇలా వుండగా ఒక నాటిరాత్రి పూజ చేసే జంగం శరభయ్య ఆ ప్రతిమను పెగిల్చికొని పోయి దొరగారికి రెండు వందలకి అమ్మజూపాడు, దొంగతనంగా తెస్తివి వుచ్చుకోజాలను అని, దొర తనకు మాట రాకుండా వుండగలందులకు వూరి పెద్దలకు కబురుపెట్టాడు. యేమిటి, యీ దొరకు బుద్ధితక్కువా అని శరభయ్య కొంత ఆశ్చర్యపడి దొర కొంచం కనుజాటు కాగానె, మెట్టలవైపు పరుగుచ్చుకున్నాడు. నాటికీ నేటికీ మరి పికరులేదు.

శాయన్న భుక్తగారింట బసచేసి ఆ వూళ్ళో మేం మూడ్రోజు లున్నాం. శాయన్న భుక్త మా గురువుగారి దగ్గర కొన్నాళ్ళు తర్కం చదువుకున్నాడు. మంచిసాహిత్యం కద్దు-కొంచంకవిత్వం కూడా అల్లుతాడు.

మూడోనాడు రాత్రి భోజనంచేసుకుని డాబామీద నలుగురమూ కూచున్నాం. చిన్నగాలి రేగి తోటలో కొబ్బరిమట్టలు

అల్లాడడం ఆ ర ం భి ంచాయి. మొదట దేవుడికొండ బ్రహ్మాండమైన మహాలింగ మువలె చీకటిని చీల్చుకొని మిన్నుముట్టి మనిషియొక్క అత్యల్పతను సూచిం చుచు, యేదో చెప్పరాని చింతను, భీతిని మనస్సులకు కలగజేయుచుండెను. దేవ తలు పూజచేసిన దివ్యకుసుమముల వలె చుక్కలు శిఖరము చుట్టు చెదరి వెలిగెను. మా మనస్సులు గతకాలము నాటి స్థితి గతులను గూర్చిన ఊహలతో నిండి యుండెను. బౌద్ధులు యేమి యేమి చేసే వారో అని నేనంటిని.

ఆ పీనుగులు మనలాగే యేడుస్తూ వుండే వారు మ న క ం టె అర్థానంగా వుండే వారు : అని సున్నితమైన తలం పులు బెదరి బెదిరే పెళుసు గొంతుకతో వెంకయ్య అరిచాడు. నాకు కళ్ళుమొయ్యా కోపం వచ్చి "నీ అమూల్యమైన వూహ లతో నువ్వు ఆనందించరాదా ? నా తల లోనే కల్పించుకున్న బౌద్ధ ప్రపంచ మును పెటుకు మాటలాడి యేల కలత పరచెదవు ?" అని అడిగాను.

"గాని" శాస్తుల్లుగారు అన్నారు : "బు ద్ధు డు విష్ణవతారం గదా ఈ జంగాలు శివుడని యేల పూజ చేస్తు న్నారా ?" అని శంక వేశారు.

శాయన్న భ క్త పొడుం డబ్బీతీసి, పెద్దపట్టు పీల్చి, గావంచాతో ముక్కు తు డు చు కొ ని "ఒక కథ వుంది" అన్నాడు. కథంటే శాస్త్రుల్లు గారికిసరదా. "అయితే చెప్పు అన్నారు. చెవినొగ్గి విన్నాం. యిదీ కథ ;

"యీ గ్రామంలో శైవ వైష్ణవ మతా లకు వైరం చిరకాలం నుంచి కద్దు. శివ మతానికి మొనగాడు జంగం శరభయ్య అనగా యిప్పుడు పారిపోయిన పూజారే. మొన్న ప్రతిమను పెరికి పలాయనం అయిందాకా అతగాడు సాక్షాత్తూ నంది కేశ్వరుడి అవతారమని, రాత్రులు గుహ యెదుట వృషభరూపమై మేస్తూ వుంటా డని యిక్కడి జంగాలకూ, దేవాంగులకూ నమ్మకం. యిపుడైనా ఆ దొర కిందటి జన్మంలో పరమ మహేశ్వరు డౌటచేత ఆ వి గ్ర హ ము ను కో రి నా ద ని భ క్త వా త్స ల్య ం చేత శివు డిచ్చిన శలవును అనుసరించే శరభయ్య విగ్ర హాన్ని పెరుక్కు వెళ్ళాడని దేరా నుంచి పారి పోవడంలో వృ ష భ రూ ప ం ధరించి రంకెవేసి మరీ దాటేశాడని ఒక వా ర్త అప్పుడే అతని శిష్యులు పుట్టిం చారు. రేపో నేడో వీరాసనం వేసుకుని ఒక ధ్యానంచేస్తూ కొండమీదనో, గోపు రము మీదనో ఆవిర్భవిస్తాడు. బాజాభజం త్రీలతో వెళ్ళి ఉల్లభం బట్టి తోడ్కుకు వస్తారు. ఆపైని కంసాలి వీరయ్య (వీరణా చారి అని పిలిస్తేనగాని కోపగిస్తాడు) ఆ కథకి చిలవలూ పలవలూ కల్పించి ద్విపద కావ్యం రచించి అచ్చువేస్తాడు. ఆ ఉభ యుల కీ ర్తి దిగంతులకు వెల్లవేస్తుంది.

"ఔరా వీళ్ళమూఢభ క్తి ఈ ప్రవ ర్తి పండితులకు వుండదురా వీళ్ళది యేమి అదృష్టం' అనిగురువుగారు అన్నారు. ఆ పై ని వె ం క య్య యేమో అనబోతే చేతితోనోరుఅడ్డాను. యెవరిఅభిప్రాయం వారు చెప్పకుండా నీ శాసనం యేమిటి అని అడిగాడు. మా టా డ వ ద్దని చె ప్పొంజ్ఞ చేశాను. శాయన్న భ క్త తిరిగీ యె త్తుబడిచేశారు.

అవును, తాము శెలవిచ్చినట్టు పామరులకు వుండే గాఢభక్తి పండితులకు వుండదు. గాని యీ మూఢ భక్తి ఒకప్పుడు ప్రాణాంతం తెస్తుంది; అదే చెప్పబోవుచున్నాను వినండి:

"నేనూ ఆ మాటే చెప్పబోతే చెప్పనిచ్చాడు కాదు" అని వెంకయ్య అన్నాడు. "అవును, నీ కంటూ తెలియని సంగతి లేదు, మరి వూరుకో" అన్నాను.

శివస్థలం యొక్క ఉత్పత్తి మీకు తెలియనే తెలుసును. పూజారి శరభయ్య చాలా కథకుడౌటచేతను పీకి రోజుల్లో శివస్థలానికి మిక్కిలిగా వైభవం కలిగింది చుట్టుపట్ల గ్రామాల వాళ్ళందరూ మొక్కుబళ్ళు చెల్లిస్తారు. ఉత్సవపు రోజులలో పెద్ద జాతర్లు సాగుతాయి. మరిన్నీ యిక్కడి దేవాంగులు కలిగిన వాళ్లు జంగంపాడు యావత్తునూ, దేవర పేటానున్నూ శరభయ్య మాట మీద నడుస్తారు. ఈ గ్రామములో వుండే విష్ణుస్థలం రెండు వందల యేళ్ళకిందట యీ దేశం యేలే ఒక మహారాజు కట్టించి రాగభోగాలకు వొక గ్రామం స్వామికి సమర్పణ చేశారు. అప్పటి నుంచి రంగాచార్యులుగారి కుటుంబస్థులే యీ స్థలానికి ధర్మకర్తలై వుంటూ వచ్చారు. యీయన యిద్దరు ముగ్గురు వైష్ణవులను జీతమిచ్చి వుంచి వాళ్ళచేత మిక్కిలి భక్తి శ్రద్ధలతో స్వామివారి కైంకర్యం జరిపిస్తూన్నారు. రంగాచార్యులు గారు బహు యోగ్యులు. ఆయన యొక్క సంస్కృత సాహిత్యం మీరు చూడనే చూశారు. ద్రావిడ వేదములలో కూడా గట్టి వారని ప్రతీతి కద్దు. ఆయన కొమాళ్ళు కృష్ణమాచార్యులు కూడా సంస్కారే గాని విశేష ప్రయోజకుడు కాడు. ఆ యింటికి వెలుగు తెచ్చినది యీ కృష్ణమాచార్యులు భార్య నాంచారమ్మ. ఆమె తల్లి తండ్రి కూడా పండితులౌట చేత ఆంధ్ర గర్వాణముల యందు మంచి జ్ఞానం సంపాదించిరి. పురాణం ఆ యిల్లాలు చదివినంత శ్రావ్యంగానూ రసంతోనూ యెవరూ చదవజాలరు. రూపమూ రూపానికి సదృశమైన గుణసంపత్తి కలదు. ఆమెకు ఒక కొమార్తె ఒక కొమారుడున్ను. యిల్లూ దేవాలయం కూడా ఆమే చక్కబెట్టుకుంటారు,"

"ఇది కవిత్వమా, నిజమా?" అని వెంకయ్య అడిగాడు.

"మాకు వాళ్ళకూ రాకపోకలు గలవు. నా భార్య చెప్పిన మాటలు నే చెబుతున్నాను. ఆమె పురాణం చదవడం చెవులార విన్నాను. మీకు వినడపు అభిలాష వుంటే రేపటిదాకా వుండిపొండి-విష్ణుస్థలంయొక్క స్థితి ఇది. గాని అయ్యవార్లంగారు మతసంబంధమైన జట్లలో యెన్నడూ జోక్యం కలుగచేసుకోవడం లేదు. వైష్ణవపక్షానికి కెప్తాను సాతాని మనవాళ్ళయ్య. అనగా రోజూ పొద్దున్న ఉపాదానానకు వచ్చి, స్తోత్ర పాఠాలతో పెణక యెగరగొట్టేస్తాడే అతగాడే. ఒకనాడు తెల్లవారగట్ల కలక్టరుగారు గుర్రమెక్కి వస్తూవుండగా గ్రామపొలిమేరను మనవాళ్ళయ్య యెదురై శ్లోకం యెత్తుబడిచేసే సరికి, ఇతని స్థూల కాయం బట్టి నామాలు, రాగిధ్వజం కోలా

హాలమూ చూసి గుఱ్ఱం బెదరింది. కోపం వచ్చి కలక్టరు అయిదు రూపాయలు జుల్మానా వేశారట. ఈ కథ శుద్ధాబద్ధం అనీ, తన చేత శ్లోకాలు చదివించి దొర గారు అయిదు రూపాయలు ప్రెజంటి చ్చారని, అవి పెట్టి కొత్త వ్యాయ పార పాత్ర కొన్నానని మన వాళ్ళయ్య చెబు తాడు.

శైవులలో వున్న ఐకమత్యం వైష్ణవుల్లో లేదు, సాతాన్లు చాలామంది మన వాళ్ళయ్య శిష్యులే. అయినప్పటికీ కొందరు మట్టుకు అతను అవతార పురుషుడని చెప్పరు. అతనంటాడు "శరభయ్యే వృష భావతారమైనప్పుడు నేను గరుడాళ్వారి పూర్ణావతారం కాకపోతే కాక పోవచ్చును గాని వారి యొక్క అత్యల్పాంశ వల్లనైనా జన్మించి వుండ కూడదా? గరుడాళ్వారి నఖముల యొక్క తేజస్సు నా యందు ఆవిర్భవించి వున్నది, కాబట్టే శరభయ్యను యిలా చీల్చి పీల్చుచున్నాను."

అయ్యవార్లంగారికి ఒకమాటు యీ మాట చెవిసోకి గట్టిచీవాట్లు పెట్టారు. ఆ చీవాట్లు తిని పైకివచ్చి, యీ బ్రాహ్మలదీ, జ్ఞానము కాదు. అజ్ఞానమూ కాదు, కడజాతి మనుష్యులే భక్తిప్రభావంచేత ఆళ్వార్లు అయివుండిరి గదా. ఇంతకాల వాయి రాముడి ధ్వజమును జయప్రదముగా మోస్తూ, శైవసంహారం చేసిన నేను శ్రీ మద్గరుడాళ్వాచారి నఖాగ్రాగ్రం యొక్క అవతారం యేలకాను? గరుడాళ్వారి నఖములు పెరిగి, ఖండనఖన ప్పుడూ ఆ ముక్కలు నావంటి భక్తులుగ ఆవిర్భవించి వరమతిసంహారంచేస్తవిగానీ వృధాగా పోనేర్చునా? వట్టి మాట!" అన్నారు "ఔర. యేమి మూర్ఖత,యేమి అహంభావము యీ అజ్ఞులాఅవతారపురుషులు? యిలా అన్నందుకు వీళ్ళ తలలు పగిలిపోవురా!" అని గురువుగారు అన్నారు.

"శాస్త్రులు గారూ, పాత రోజులైతే, వీళ్ళే అవతారాలయి పోదురు. వీళ్ళ పేరట బొమ్మలు నిలిపి దేవాలయాలు కట్టి మనవేం పూజిస్తుం. మరి బుద్ధుడూ యీ లాంటి మనిషే గదండి" అన్నాడు వెంకయ్య.

"ఏకఖట్టికీ సముద్రానికి సాపత్యం తెస్తివి" అన్నారు గురువుగారు.

"అన్న మాట కలా వ్యాఖ్యానం చేస్తేగాని వూసు పోదురా?" అని నే అన్నాను.

"యీ వూరి నాయలు స్తోమం కల వాళ్లు. అందులో సారధి నాయడు లక్షాధికారి. అతని భావమరది రామినాయడు గ్రామ మునసబు. కొంచం ధూర్తు, నిషా బాజీన్నీ – భోజనప్రియుడు. యీ తాలూకాలో కల్లా పెద్ద సారాదుకాణం యీ వూళ్ళోనే వుంది. దాన్నిబట్టి యీ వూరి యోగ్యం మీరు వూహించుకో వచ్చును.

నాలుగు సంవత్సరముల కిందట యిక్కడికి దక్షిణ దేశంనుంచి ఒక అయ్యవార్లగారు వచ్చి, సారధి నాయడకీ ఇంకా మరికొందరు నాయకులకూ చక్రాంకితం చేసి. వైష్ణవ విచ్చారు. అనాడు మునసబు రామినాయడు రామస్వామి వారి ఆలయంలో తూంపట్టు పులిహోరా వైష్ణ

వమూ యేక కాలమందే గ్రహించాడు నాటికీ నేటికీ రెంటి యందూ ప్రపత్తి యేకరీతిగా వుంది. అప్పటినుంచీ సారధి నాయడు ద్వాదశి ద్వాదశికీ స్వాం వారికి విరివిగా రాగభోగాలు నడిపిస్తున్నాడు. ద్వాదశి అంటే రామినాయడికి పెద్ద పండుగ.

నాయళ్ళంతా వైష్ణవం పుచ్చుకొని, శివకోవిల వైపు తిరిగి చూడకపోవడం, శరభయ్యకు కంట్లో మిరపకాయలు రాసు కున్నట్టు వుండెను. ఆలోచించి ఒక యెత్తు యెత్తాడు.

ఆ రోజుల్లో హైదరాబాదు రాజ్యం నుంచి శివాచార్లు కొందరు దేశసంచారార్థం యీ ప్రాంతానికి వచ్చారు. మరి రెణ్ణెల్ల నాటికి పీఠంతోనూ, ప్రభలతోనూ, రుంజులతోనూ పెను ప్రళయంగా వచ్చి యిక్కడికి దిగబడ్డారు. రోజూ అర్ధరాత్రి వేళ శివార్చన చేసేవారు. ఆ సమయంలో శంఖాలు, జయఘంటలు, ఢమామీలు, వీటి ధ్వని పామరుల మనస్సులో భయో త్పాతం పుట్టించేది. యీ నల్ల రాతి కొండలో ఆ ధ్వనులకు ప్రతి ధ్వనులు కలిగి, కోలాహలంగా వుండేది. యీ అట్టహాసంతో వైష్ణవం పుచ్చుకున్న ఒక్కొక్క నాయడే నామాలకీ నామం బెట్టి విభూది రుద్రాక్ష ధారణం చెయ్య డం ఆరంభించాడు. వచ్చిన పదోరోజున శివాచార్లు గుండం దొక్కటానికి పెద్ద ప్రయత్నాలు చేశారు. సారధి నాయణ్ణి కదిలించడవే వాళ్ళ ముఖ్య ప్రయ త్నంగా వుండెను. అది వరకే సారధి నాయడికి శివమతం వేపు తూగులా దాయెను. గుండం తొక్కడంచూసిన తర వాత సారధి నాయడు సిద్ధాంతంగా శైవం పుచ్చుకుంటాడని అంతానమ్మారు. అందుచేతనే, వెళ్ళి చాలా కైవారం చేసి వుత్సవం చూచుటకు రాక తీరదనిపిం చారు.

మిగతా వచ్చేసంచికలో

# వచ్చే నెల ఆకర్షణలు

వేదుల శకుంతల

పవని నిర్మల ప్రభావతి

మహీధర రామమోహనరావు

వేదగిరి రాంబాబు